* నాట్యరంగ ప్రయోజనము

ఎంతదూరమేగినను, ఎందఱినిగూర్చివిన్నను మనకుఁ బ్రస్తుతమునవలయు స్వజాతీయ ధర్మోపదేశక రంగరాజమ్ములుగాని, నిర్మాణవైచిత్ర్యములుగాని కనిపించియుండలేదనియే చెప్పవలసియున్నది. రాజమహేంద్రవర మనేకవేలరూప్యములను వెచ్చించి యనేకరాంగిక వైచిత్ర్యములను బ్రదర్శించియుండెడిది. అటుపై పైల వరం బాలభారతీసమాజమును, రాజమహేంద్రవరసామాజికరంగమునకుఁ గౌరవమైన నాట్యభవనమును నిర్మించుకొనియు ననేకయవనికాదిపరికరములను సేకరించుకొనియుఁ బ్రజామోదపాత్రంబై నెగడియుండినది. ఎలక్ట్రిక్ నామకవిద్యుద్దీపములనుగూడఁ బ్రదర్శించి యుండినది. ఏలూరు మోతేవారి సమాజమును దీనితోపాటుగనే ధనరాసులను బ్రమ్మరించి తనదురంగమును సకలసంపత్సమన్వితముగ వెలిగించినది. దుగ్గిరాల, తెనాలి,గుంటూరు, బందరులందును ఇందునుగూర్చి యిప్పటికిని యథాశక్తిఁ బ్రయత్నములు సేయుచునేయున్నారు. బళ్లారియందైన పేర్కొనఁబడినవానికంటె మిన్నగనేయలరారుచుండినది. అన్నిటికంటె మైసూరు గుబ్బికంపెనీ లక్షలకొలఁదిగ వెచ్చించి తనదు నాట్యరంగమును హిందూదేశమునందలి యేపెద్ద "ఆల్ఫ్రెడ్ థియేటరు"నకును దీసిపోని సమగ్రరంగ ప్రసాధనములతో, యాంత్రికవైచిత్ర్యములతోఁ, బ్రయోగవైదుష్యములతోఁ బ్రసిద్ధ నటాంతర పరిపాక ధీప్రాగల్భ్యములతో, నిఖిలాంగోపాంగిక సామరస్యములతో, స్వకపోల కల్పితానేక నవీన నాటక ప్రయోగప్రావీణ్యములతోఁ, బాటలతోఁ, పద్యములతో, డ్యాంసులతో, సీనులతో, హంగులతో, రంగులతోఁ, దాళములతో, మేళములతో, జంత్రములతోఁ దంత్రములతో, మెరసినటులు, మొలచినటులు, కర్ణాటక రాజ్య సామ్రాజ్యైక నాట్యకళాసామ్రాజ్యసార్వభౌమత్వమును వహించి నిజకీర్తిచంద్రికలను నిఖిలభూములను వెలిఁగించుచున్నయది. మహారాజరాజేంద్రసంవర్ధిత సకలసంపత్సమృద్ధితో మాఱులేక మహీమండల మంతకు నలంకారప్రాయంబై విరాజిల్లు నీ గుబ్బిసామాజికరంగ వైచిత్ర్యములకంటె యతిశయించిన రంగరాజమ్ములను మనప్రాంతములం దెందును జూడఁబోమనుట నిస్సంశయము.

గుబ్బిసమాజము లక్షలకొలఁది వెచ్చించి యిట్టి రంగప్రసాధనాధికసంపదలను సంపాదించుకొనెను. బొంబాయి, కలకత్తా, నైజాములుగూడ శ్రీమంతుల కాలవాలమ్ములగుటచే నీ గుబ్బిసమాజమును మించు రాంగిక వైచిత్ర్యముల నప్పుడప్పుడు ప్రదర్శింపఁగలవు. వీనిని మించి పాశ్చాత్యనాటకరంగములు వెలుఁగొందునటులు మనము గ్రహింపఁగలము.

నాట్యకళాక్షేమాను లాళింపఁదగిన దిట్టిది కాదు. కాలోచిత, కథోచిత, రసోచిత, ప్రకృతి ప్రతిబింబనం బగు నాట్యరంగము. అదియు నాంధ్రుల ప్రత్యేక ప్రతిభా ప్రకటనమ్మునకు సమర్థమైనదై యుండవలయు. అట్టిరంగమే యాంధ్రనాటకరంగ మనందగియుండును. అట్టి రంగమే యాంధ్రదేశాలంకారప్రాయంబై విబుధ జనాభినందనములకుఁ బాత్రంబగుచుండును. అట్టిరంగమే యధునాతన చిత్రకళావిలాసప్రబోధనంబై యాంధ్రోద్యమపోషకం బగుచుండును. అట్టిరంగమే ప్రాక్తనభరత విద్యావ్యాసంగిక పవిత్రాశ్రమంబై యాంధ్రులనాట్య కళాప్రాశస్త్యమునకుఁ దార్కాణ మగుచుండును. అట్టి రంగమే నిరాడంబరనిరుపమబ్రహ్మానందరసప్రతిపాదనపటిష్ఠంబై యాంధ్రుల విజ్ఞానవిశేషమును విశదీకరించుచుండును.

---

* శ్రీ పసుమర్తి యజ్ఞనారాయణకృతాముద్రితాంధ్ర నటప్రకాశికనుండి-వడ్లమన్నాటి కుటుంబరావు.

నాట్యరంగ మనిన నొక పవిత్రలలితకళానిలయ మనియు, నిట్టిది నాటకోచితప్రకృతిప్రయోగసౌలభ్యము నొంది ప్రత్యేకాంధ్రప్రతిభాప్రబోధకంబుగ నెగడ వలయు ననియు, నాడంబరమునకుఁగాని, యన్యజాత్యనుకరణమునకుఁగాని, పాశ్చ్యవిలాసములకుఁగాని, పాశ్చాత్య యంత్రతంత్రాత్మకవిపరీతవైచిత్ర్యములకుఁగాని, యసందర్భయవనికాద్యుపాంగికాలంకరణములకుఁ గాని, యిట్టి రంగమునఁ బ్రయోగింపుట కవకాశ ముండనేర దనియు నొక నిశ్చితాభిప్రాయమునకు మనము రావలసియున్నది. కాని యిట్టిరంగము మనకెట్లు నిర్మింపఁగొన సాధ్యమగు నను విషయమును గూర్చియు నొకింత విచారింపవలసి యున్నది.

వేలు వ్యయపఱచినను, లక్షలు వ్యయపఱచినను నయ్యది స్వభావము ననుసరించి యుండినంతవఱకు మాత్రమే ప్రాజ్ఞప్రశంసలకుఁ బాత్రంబగునుగాని యూరక లేనిపోని వికృతవైచిత్ర్యములను బ్రదర్శించినంత మాత్రమునఁ గళాప్రయోగమున కుపకారి కానేరదు. వస్తుసాదృశ్యమే కళాసిద్ధికి ముఖ్యాదర్శ మగుటచేఁ గాలోచితప్రకృత్యుద్బోధనంబుగ రంగప్రసాధనము లన్నియుఁ బ్రదర్శింపుట యనున దొక సులభసాధ్యమైన విషయము గానోపదు. ఇట్టినేర్పు లోకానుభవము, విషయవిమర్శనము, శాస్త్రపరిజ్ఞానము, రసాస్వాదన మొదవిన కవికిగాని, చిత్రకారునకుగాని లభించును. కళానిధులగు నాయుభయులసాహాయ్యముననే నాట్యరంగము వస్తురూపసాదృశ్యమునంది ప్రేక్షకుల కమందానంద మొనగూర్చును.

రసాస్వాదనవైదుష్యము

ఎట్టివానికొదవునని యోచించుటకుముందు రసము, ఆస్వాదనము, వైదుష్యమునను పదార్థములనుగూర్చియు, నేతచ్ఛబ్దత్రయాత్మకవాక్యాంతరభావమును గూర్చియు మఱికొంత చర్చింపవలసియుండును. దీని యనంతరమునఁగాని మన కీవిషయము తేలదు. ఏదోయొకమాదిరిగ ముడిపెట్టఁజూచిన నదియు నంతగ విశ్వాసార్హము కానోపదు.

"శ్లో. విద్వానేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమమ్;
నహి వంధ్యా విజానాతి గుర్వీం ప్రసవవేదనామ్."

రసనిర్వచన మనునది సామాన్యులకు గ్రాహ్యమగునది కాదు. అయ్యది యనుభవసిద్ధమై యిట్టిదని సంస్కారమొదవినసహృదయులకుమాత్రమే స్పృహియింపఁగలదు. ఇందులకుఁ, బ్రమాణముగ మహాకవి కాళిదాసు:

"శ్లో. అక్షరస్య మధురిమాణం
కుచకాఠిన్యం దృశోశ్చ తైక్ష్ణ్యంచ,
కవితాయాః పరిపాకం,
హ్యనుభవరసికో విజానాతి."

అని చెప్పియున్నాఁడు. రసమను పదార్థమును మనము చూడలేము. "ఆహా! యెంతచల్లని మలయమారుతము" అనిసుఖింపనేర్తుమే కాని మారుతమును సహితము చూడలేము. వానికి రూపములు లేవు. రూపము లేని వాని నిరూపించుట యనఁ గొంచె మించుమించుగ రూపమ్మునిచ్చుటయే యగును. ఇట్టిచో రసమునుగూర్చికాని మారుతమునుగూర్చిగాని యనుభవించియుండిన వారలకు గాక యన్యులకుఁ జెప్పుట దుష్కరమైన విషయము. అట్లుకానిచో నది యంతతోఁ బోక

"శ్లో. శ్రోతరిజ్ఞాతరిప్రాప్తే, శ్లోకశ్లోకత్వమాప్నుయాత్;
శ్రోతర్యజ్ఞాతరి ప్రాప్తే, లకారస్తత్ర లుప్యతే."

అనునట్లు వ్యసనమ్మునకుఁగారణమగును. లోకానుభవమునకుఁ జెందిన మఱియొక యుదాహరణమ్మున నీ విషయము నింతకంటె తేలికగ స్థిరపఱచుకొనవచ్చును. ఎవఁడేని యొకగ్రామమ్మున నొకనినివాసమును గూర్చి తెలియఁగోరునప్పుడు వాఁడాగ్రామమునకుఁ బరిచయుఁడై యుండిననే "అయ్యా! అదిగో! అచ్చటఫలానివారి మేడ; దాని వెనుకనే మీరుకోరినవారు వసించుస్థానము." అని చెప్పుదుము. ఆమాత్రమేని గ్రామానుభవము లేనివానికి మన మేకొండగుర్తులను జూపినను, నయోమయముగానే యుండునుగాని యవ్వాని కయ్యది యందిపుచ్చుకొనునట్లుండనేరదు. దీనినిఁబట్టి రసనిర్వచనమునఁ బ్రమోదింపఁగోరెడు ప్రతిమనుజుఁడును నొకపాటిప్రాజ్ఞుఁడుగ నుండి యుండవలయునని తేలుచున్నది.

"ప్రాజ్ఞత" యనినఁ దెలుఁగున "నెఱుక" యని అర్థము. అదియే తెలివి. "తెలిసికొనునది" యనియుఁ జెప్పవచ్చును. దీనినే "జ్ఞానము"ని యందురు. జ్ఞానమునకు

మితిలేదు. ఎవ రెంతవఱకుఁ దెలిసికొనిన నంతవఱకు జ్ఞానము గల్గి జ్ఞానులనియుఁ బండితులనియుఁ బఱఁగుదురు. అట్లని రసమునుగూర్చి మనము పండితులకుఁ జెప్పవలసిన యావశ్యకత యుండదు పండితులవలననే మన మెంతేని గ్రహింపఁదగినవారమై యుందుము. ఇఁక మనము తెల్పునది మూఢులకా? అందురేమో తెలియనివారికే తెలిసినవారు చెప్పవలసియుందురు. రసమనునదిమాత్రము తెలియనివారికిఁ దెల్పఁ దగినది కాదని పై ప్రమాణమువలన ధ్రువపడుచున్నది. వెండియు

"శ్లో॥ అరసికేషు రసస్య నివేదనమ్
శిరసి మాలిఖ మాలిఖ మాలిఖ."

అను వాక్యమునుబట్టి రసికుఁడుమాత్రమే రసమునుగూర్చి తెలియఁదగినవాఁ డనియుఁ దేలుచున్నది. ఇక్కడను నొకసందేహము పొడమకమానదు. ప్రస్తుతమున "రసిక" శబ్దము "తలచీర" శబ్దమువలె లోకవ్యవహారమునందు వ్యతిరేకార్థము నిచ్చుచున్నయది. రసికులన రసాస్వాదనపరులని ముందుగ స్థిరపఱచుకొని యావలఁ బ్రస్తుత విషయ మనుసరింతము.

"శ్లో॥ మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః."

అనునట్లు ప్రకృతివైచిత్ర్యములను జూచుటవలనఁ గాని వినుటవలనఁ గాని ప్రయత్నముననో యప్రయత్నముననో మనుజున కొక మనోవికార ముత్పన్న మగుచున్నది. మన యెట్టయెదుట నెవఁడో యొక బాలుఁ డాకస్మికముగ నొక యాపదకుఁ జిక్కి దురపిల్లుచుండునేని మాతవను కొనుడు. లేదా మనకుఁ బరిచయము గల యొకానొక నిరుపేదయగువాఁడు శ్రీమంతునివలె వస్తువాహనాన్వితుండై దేవేంద్రవైభవముతోఁ బ్రత్యక్షమగు ననుకొనుఁడు. మన కీరెండు సందర్భములందును రెండువిధములగు వికారములు పొడమకపోవు. అందొకటి దుఃఖమనియు మఱియొకటి విస్మయమనియు లాక్షణికులచే వ్యవహరింపఁబడుచుండును. దుఃఖవిస్మయములను నీవికారము లప్పటికి స్థాయిభావము నందియున్నవని రసజ్ఞులు గ్రహింపఁగలరు. పరగతసుఖదుఃఖాదులవలన దిదృక్షులయందుఁ బొడము నిట్టివికారములే సాత్త్వికభావములు నాఁ బరిగణింపఁబడుచుండును.

ఒకదానినిఁ జూచుటమాత్రముననే కాదు. వినుటచేత గూడ నిట్టి సాత్త్వికభావములు సర్వథా సరసులకు జనియింపఁగలవు. కాలక్రమాగతదుర్గతికిం జిక్కినలోహితుఁ డడవులలోఁ గుశాపహరణార్థము సంచరించుపట్టున సర్పదష్టుండై మృత్యువుపాలంబడియుండెను. గర్భనిర్భేదనంబగు నీవృత్తాంతమును చంద్రమతీసతీమతల్లితో బ్రాహ్మణబాలురు చెప్పలేక చెప్పెడుకథాభాగమును వినునప్పుడును రసజ్ఞుఁడగువాని కేతద్విషయాంతర్గర్భితప్రకృతితత్త్వరహస్యమును, పుత్రవియోగ దుర్భరదుఃఖాతిశయమ్మును, హృదయమ్మును గలంచి కన్నుల నీరునింపక మానవు.

వినుకలి, కనుకలి యనువానివలనఁ గలుగు మనోవికారములనుగొన్నిటిని మనమిప్పుడు చర్చించియున్నాము. పూర్వజన్మసుకృతపరిపాకంబున విజ్ఞానశక్తి నంది సదా యానందించు తత్త్వజ్ఞున కే చూచుట, వినుట యనునవి లేకున్నను బ్రహ్మానందమే యొదవుచుండును. ప్రకృతిసిద్ధమ్ములగు వస్తుచయమ్మునందలి యస్థిరత్వము కన్నులగట్టుచుండును. లోకాదరమ్ములగు ననేకభావమ్ములు పొంగి పొరలుచుండును. శాశ్వతానందమయుండగు నమ్మహనీయరసజ్ఞుఁడు భావిప్రపంచోపయోగము కొఱ కాత్మానుభవము నంతయుఁ గావ్యరూపమ్మున వెలయించును. చిత్రకారుఁడు చిత్రరూపమ్మునఁ బ్రకటించును.

పరగతసుఖదుఃఖములచే జనించుసాత్త్వికభావము లనంబడు స్తంభము, రోమాంచము, అశ్రువు, ఐశ్వర్యము, కంపము, ప్రళయము, వైవర్ణ్యము, భక్తి, వాత్సల్యము, శాంతి మున్నగునవే రసవాహకృత్యమునకుఁ గారణమాత్రములని మనము గ్రహింపవలసియుండును. ఇయ్యవి భావనాతిరేకవిస్తృతాలంబనోద్దీపనాదికసంచారాతిశయమ్మున గ్లాని, శంక, నిర్వేదము, మదము, అసూయ, ఆలస్యము, దైన్యము, శ్రమము, స్మృతి, మోహము, చపలత, చింత, విషాదము, సుప్తి, బోధము, ఔత్సుక్యము, ఆవేగము, గర్వము, హర్షము, అమర్షము, నిద్ర, మతి, అపస్మారము, ఉన్మాదము, త్రాసము, ఉగ్రత, జడత, వితర్కము, అవహిత్థ, ధృతి, మరణము, వ్యాధి, వ్రీడ యను ముప్పదిమూఁడు రూపమ్ముల వ్యభి

చరించిన యనంతరము రతి, ఉత్సాహము, దుఃఖము, విస్మయము, హాసము, భయము, జుగుప్స, క్రోధము, శాంతి, భక్తి, వాత్సల్యములను స్థాయిభేదములతోఁ గ్రమముగ శృంగారము, వీరము, కరుణ, అద్భుతము, హాస్యము, భయానకము, బీభత్సము, రౌద్రము, శాంతము, భక్తి, వాత్సల్యము లను నేకాదశరసములను గలిగించుచున్నయవి.

ప్రకృతివస్తుసందర్శనమునఁ దత్త్వవిచారము, రసానుభవము ఆనందము అనునవి కల్గుచున్నవనియు, అయ్యవి రసజ్ఞునకు భావపరంపరలను బెంచి ఆలంబనోద్దీపనాద్యంతరములఁ బరిపక్వములై రసార్ణవరూపము లందుచున్నవనియుఁ బైవిషయమునుబట్టి పర్యవసానము తేలుచున్నది. ఇంకను సమగ్రముగ రసప్రకరణమునాఁ బఱఁగు మఱియొకభాగము దీనిని గూర్చి వివరింపనున్నందునఁ బ్రాసంగికజనితంబైన యీ రసనిర్వచనాంశము నిప్పటి కింతతో నిలిపి యింక నాస్వాదనమను శబ్దార్థము నించుక విచారింతము.

ఆస్వాదనము

అనఁగ ననుభవించుటయని అర్థము. రసాస్వాదనమనినందున రసము ననుభవించుటయని తేలుచున్నది. కాని సర్వసామాన్యానుభవములవలె రసాస్వాదనము మాత్ర మందఱకును జతపడనిదని యింతకుముందు సప్రమాణముగ సిద్ధాంతపఱచియున్నాము. కావున నావిచారము మన కిప్పు డవసరముకాదు. రసజ్ఞునియందు రసానుభవమెట్టులు తాండవించు ననుసంగతిమాత్రమే మన మిప్పుడు యోచింపవలసినదై యున్నది.

ప్రకృతివైచిత్ర్యము రసజ్ఞునిహృదయ మాకర్షించి ప్రతిక్షణమును నానందమే నింపుచుండును. ప్రతివస్తురూపమునందును బ్రేమబద్ధమగు సృష్టితత్త్వార్థమే ద్యోతకమగుచుండును. అనంతమైన అక్షరంబైన అగణ్యమైన విచిత్రప్రకృత్యంతర బ్రహ్మానందపారవశ్యుండగు రసజ్ఞుండాత్మీయరసపారవశ్యోద్రేకమునఁ నేమేమో గానము సేయుచు సదా వినోదించుచుండును. అమ్మహనీయునిఁ బ్రతిబంధించు నట్టిరాగద్వేషములుగాని ఇంద్రియప్రాబల్యములుగాని యుండవు. క్షరాక్షరవస్తు తత్త్వాంతర వినోదవిలాసవిభవుండగు నమ్మహాప్రాజ్ఞుని భయపెట్టు దండనాధికారిగాని, శాసించు చండగ్రహములుగాని కనిపింపవు. ఉపాసిత ప్రకృత్యతీత పరతత్త్వాధిక్షుండగు నమ్మహాయోగీశ్వరుని జ్ఞానచక్షువునఁ గ్రీడాలోకముల గోచరములుగాని ప్రదేశపదార్థము లుండవు. నిష్కళంక నిరుపమతపోనిష్ఠాగరిష్ఠు లగు నట్టి నిర్వికల్పానందమయుల మహత్తర రసాత్మక ప్రసంగములే యమూల్యకవితా విలాసములు. అట్టి దివ్యజ్ఞాన చక్షుర్విభవాతిరేకవిజ్ఞానవిశిష్టులగు రసప్రపంచ విహారలాలసుల వస్త్వభివర్ణనములే చిత్రకారుల యథారూపానుకరణ ప్రయోజనములు. మహనీయులగు నట్టికవులు గాని, చిత్రలేఖకులు గాని వేయింటి కొక్కరేని గన్పడుట దుర్లభమైనవిషయము.

వైదుష్యము

అనఁగ విద్వద్భావమని యర్థము. వేదాధ్యయనములు, ధర్మశాస్త్రాదిమీమాంసలు, ఛందోవ్యాకరణాభిజ్ఞతలు, బి. యే., ఎమ్. ఏ. ఇత్యాది బిరుదములు మాత్రమే విద్వత్ప్రకటనములు గావు. సంస్కారము లోకానుభవము విద్వాంసునియందు వెల్లివిరిసి లోకోపయోగమునుగోరి పెక్కురీతుల విద్వాంసులను గ్రియాపరతంత్రులుగ నొనర్చుచుండును. ఈకారణమునఁ గళాభిజ్ఞులు విక్రమాదిత్యునికాలము నుండి నిన్న మొన్నటి యానందగజపతిమహారాయలవారివఱకే కాక యిప్పటికిని బరోడా, మైసూరు, పిఠాపురము, ముక్త్యాల, వనపర్తి, గద్వాల మున్నగు ప్రసిద్ధసంస్థానాధీశ్వరులచేతను బహుభంగుల బహూకరింపబడుచు దేశమంతట వెలుంగుచున్నారు. ప్రస్తుతమున నాట్యకళోద్ధరణమును గోరి సౌత్ మైలవరం జమీందారులగు మ. రా. రా. శ్రీ, శ్రీ రాజా సూరానేని వేంకటపాపయ్యారావు బహద్దూరుగారును, మ. రా. రా. శ్రీ, మోతే నారాయణరావు జమీందారుగారును, నాంధ్రదేశ మందలి పెక్కు నటాగ్రేసరులను, నాటకకవులను బోషించుచున్నారు. బందరు, రాజమహేంద్రవరము, విజయనగరము, నెల్లూరు, మదరాసు మున్నగు పట్టణరాజములందును జిత్రకళాపోషణము, సారస్వతప్రచారము, పండితసన్మానము లాదిగాగలుగు మహత్కార్యము లనేకమహాపురుషులచే ననేకరూపములఁ గావింపఁబడుచున్నవి.

మితిలేదు. ఎవ రెంతవఱకుఁ దెలిసికొనిన నంతవఱకు జ్ఞానము గన్గి జ్ఞానులనియుఁ బండితులనియుఁ బఱఁగుదురు. అట్లని రసమునుగూర్చి మనము పండితులకుఁ జెప్పవలసిన యావశ్యకత యుండదు పండితులవలననే మన మెంతేని గ్రహింపఁదగినవారమై యుందుము. ఇఁక మనము తెల్పునది మూఢులకా? అందులేమో తెలియనివారికే తెలిసినవారు చెప్పవలసియుండును. రసమనునదిమాత్రము తెలియనివారికిఁ దెలుప దగినది కాదని పై ప్రమాణమువలన ధ్రువపడుచున్నది. వెండియు

"శ్లో॥ అరసికేషు రసస్య నివేదనమ్
శిరసి మాలిఖ మాలిఖ మాలిఖ."

అను వాక్యమునుబట్టి రసికుఁడుమాత్రమే రసమునుగూర్చి తెలియఁదగినవాఁ డనియుఁ దేలుచున్నది. ఇక్కడను నొకసందేహము పొడమకమానదు. ప్రస్తుతమున "రసిక" శబ్దము "తలచీర" శబ్దమువలె లోకవ్యవహారమునందు వ్యతిరేకార్థము నిచ్చుచున్నయది. రసికులన రసాస్వాదనపరులని ముందుగ స్థిరపఱచుకొని యీవలఁ బ్రస్తుత విషయ మనుసరింతము.

"శ్లో॥ మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః"

అనునట్లు ప్రకృతివైచిత్ర్యములను జూచుటవలనఁ గాని వినుటవలనఁ గాని ప్రయత్నముననో యప్రయత్నముననో మనుజున కొక మనోవికార ముత్పన్న మగుచున్నది. మన యెట్టయెదుట నెవఁడో యొకబాలుఁ డాకస్మికముగ నొక యాపదకుఁ జిక్కి దురపిల్లుచుండుటనే మాత మనుకొనుడు. లేదా మనకుఁ బరిచయము గల యొకానొక నిరుపేదయగువాఁడు శ్రీమంతునివలె వస్తువాహనాన్వితుండై దేవేంద్రవైభవముతోఁ బ్రత్యక్షమగు ననుకొనుఁడు. మన కీరెండు సందర్భములందును రెండువిధములగు వికారములు పొడమకపోవు. అందొకటి దుఃఖమనియు మఱియొకటి విస్మయమనియు లాక్షణికులచే వ్యవహరింపఁబడుచుండును. దుఃఖవిస్మయములను నీవికారము లప్పటికి స్థాయిభావము నందియున్నవని రసజ్ఞులు గ్రహింపఁగలరు. పరగతసుఖదుఃఖాదులవలన దిదృక్షులయందుఁ బొడమ నిట్టివికారములే సాత్త్వికభావములు నాఁ బరిగణింపఁబడుచుండును.

ఒకదానినిఁ జూచుటమాత్రముననే కాదు. వినుటచేతఁ గూడ నిట్టి సాత్త్వికభావములు సర్వథా సరసులకు జనియింపఁగలవు. కాలక్రమాగతదుర్గతికిం జిక్కినలోహితుఁ డడవులలోఁ గుశాపహరణార్థము సంచరించుపట్టున సర్పదష్టుండై మృత్యువుపాలంబడియుండెను. గర్భనిర్భేదనంబగు నీవృత్తాంతమునుచంద్రమతీసతీమతల్లితో బ్రాహ్మణబాలురు చెప్పలేక చెప్పెడుకథాభాగమును వినునప్పుడును రసజ్ఞుఁడగువాని కేతద్విషయాంతర్గతప్రకృతితత్త్వరహస్యమును, బుత్రవియోగ దుర్భరదుఃఖాతిశయమ్మును, హృదయమ్మును గలంచి కన్నుల నీరునింపక మానవు.

వినుకలి, కనుకలి యనువానివలనఁ గలుగు మనోవికారములనుగొన్నిటిని మనమిప్పుడు చర్చించియున్నాము. పూర్వజన్మసుకృతపరిపాకంబున విజ్ఞానశక్తి నంది సదా యానందించు తత్త్వజ్ఞునకీ చూచుట, వినుట యనునవి లేకున్నను బ్రహ్మానందమే యొదవుచుండును. ప్రకృతిసిద్ధమ్ములగు వస్తునయమ్ములందలి యస్థిరత్వము కన్నుల గట్టుచుండును. లోకాంతరమ్ములగు ననేకభావమ్ములు పొంగి పొరలుచుండును. శాశ్వతానందమయుండగు నమ్మహనీయరసజ్ఞుఁడు భావిప్రపంచోపయోగము కొఱ కాత్మానుభవము నంతయుఁ గావ్యరూపమ్మున వెలయించును. చిత్రకారుఁడు చిత్రరూపమ్మునఁ బ్రకటించును.

పరగతసుఖదుఃఖములచే జనించుసాత్త్వికభావములనంబడు స్తంభము, రోమాంచము, అశ్రువు, వైస్వర్యము, కంపము, ప్రళయము, వైవర్ణ్యము, భక్తి, వాత్సల్యము, శాంతి మున్నగునవే రసవాహకత్వమునకుఁ గారణమాత్రములని మనము గ్రహింపవలసియుండును. ఇయ్యవి భావనాతిరేకవిస్తృతాలంబనోద్దీపనాదికసంచారాతిశయమ్మున గ్లాని, శంక, నిర్వేదము, మదము, అసూయ, ఆలస్యము, దైన్యము, శ్రమము, స్మృతి, మోహము, చపలత, చింత, విషాదము, సుప్తి, బోధము, ఔత్సుక్యము, ఆవేగము, గర్వము, హర్షము, అమర్షము, నిద్ర, మతి, అపస్మారము, ఉన్మాదము, త్రాసము, ఉగ్రత, జడత, వితర్కము, అవహిత్థ, ధృతి, మరణము, వ్యాధి, వ్రీడ యను ముప్పదిమూఁడు రూపమ్ముల వ్యభి

చరించిన యనంతరము రతి, ఉత్సాహము, దుఃఖము, విస్మయమ్ము, హాసము, భయమ్ము, జుగుప్స, క్రోధము, శాంతి, భక్తి, వాత్సల్యములను స్థాయిభావమ్ములతోఁ గ్రమముగ శృంగారము, వీరము, కరుణ, అద్భుతము, హాస్యము, భయానకము, బీభత్సము, రౌద్రము, శాంతము, భక్తి, వాత్సల్యము లను నేకాదశరసమ్ములను గలిగించుచున్నయవి.

ప్రకృతివస్తుసందర్శనమ్మున దత్త్వవిచారము, రసానుభవము ఆనందము అనునవి కల్గుచున్నవనియు, అయ్యవి రసజ్ఞునకు భావపరంపరలను బెంచి ఆలంబనోద్దీపనాద్యంతరములఁ బరిపక్వమ్ములై రసార్ణవరూపమ్ములందుచున్నవనియుఁ బైవిషయమునుబట్టి పర్యవసానము తేలుచున్నది. ఇంకను సమగ్రముగ రసప్రకరణమ్మునాఁ బఱగు మఱియొకభాగము దీనిని గూర్చి వివరింపనున్నందునఁ బ్రాసంగికజనితంబైన యీ రసనిర్వచనాంశము నిప్పటికింతతో నిలిపి యింక యాస్వాదనమను శబ్దార్థము నించుక విచారింతము.

ఆస్వాదనము

అనఁగ ననుభవించుటయని అర్థము. రసాస్వాదనమనినందున రసము ననుభవించుటయని తేలుచున్నది. కాని సర్వసామాన్యానుభవములవలె రసాస్వాదనము మాత్రమందఱకును జతపడనిదని యింతకుముందు సప్రమాణముగ సిద్ధాంతపఱచియున్నాము. కావున నావిచారము మన కిప్పు డవసరముకాదు. రసజ్ఞునియందు రసానుభవమెట్టులు తాండవించు ననుసంగతిమాత్రమే మన మిప్పుడు యోచింపవలసినదై యున్నది.

ప్రకృతివైచిత్ర్యము రసజ్ఞునిహృదయ మాకర్షించి ప్రతిక్షణమును నానందమే నింపుచుండును. ప్రతివస్తురూపమ్మునందును బ్రేమబద్ధమగు సృష్టితత్త్వార్థమే ద్యోతకమగుచుండును. అనంతమైన అక్షరంబైన అగణ్యమైన విచిత్రప్రకృత్యంతర బ్రహ్మానందపారవశ్యుండగు రసజ్ఞుండాత్మీయరసపారవశ్యోద్రేకమ్మున నేమేమో గానము సేయుచు సదా వినోదించుచుండును. అమ్మహనీయునిఁ బ్రతిబంధించు నట్టిరాగద్వేషములుగాని ఇంద్రియప్రాబల్యములుగాని యుండవు. క్షరాక్షరవస్తు తత్త్వాంతర వినోదవిలాసవిభవుండగు నమ్మహాప్రాజ్ఞుని భయపెట్టు దండనాధికారిగాని, శాసించు నుపగ్రహమ్ములుగాని కనిపింపవు. ఉపాసిత ప్రకృత్యతీత పరతత్త్వాభిజ్ఞుం డగు నమ్మహాయోగీశ్వరుని జ్ఞానచక్షువున కీరేడులోకమ్ములగోచరమ్ములుగాని ప్రదేశపదార్థము లుండవు. నిష్కళంక నిరుపమతపోనిష్ఠాగరిష్ఠు లగు నిట్టి నిర్వికల్పానందమయుల మహత్తర రసాత్మక ప్రసంగమ్ములే యమూల్యకవితావిలాసమ్ములు. అట్టి దివ్యజ్ఞాన చక్షుర్విభవాతిరేకవిజ్ఞానవిశిష్టులగు రసప్రపంచ విహారలాలసులవ స్వాభివర్ణనమ్ములే చిత్రకారుల యథారూపానుకరణ ప్రయోజనమ్ములు. మహనీయులగు నిట్టికవులు గాని, చిత్రలేఖకులు గాని వేయింటి కొక్కరేని గన్పడుట దుర్లభమైనవిషయము.

వైదుష్యము

అనఁగ విద్వద్భావమని యర్థము. వేదాధ్యయనమ్ములు, ధర్మశాస్త్రాదిమీమాంసలు, ఛందోవ్యాకరణాభిజ్ఞతలు, బి. యే., ఎమ్. ఏ. ఇత్యాది బిరుదమ్ములు మాత్రమే విద్వత్ప్రకటనమ్ములు గావు. సంస్కారము లోకానుభవము విద్వాంసునియందు వెల్లివిరిసి లోకోపయోగమునుగోరి పెక్కురీతుల విద్వాంసులను గ్రియాపరతంత్రులుగ నొనర్చుచుండును. ఈకారణమ్మున కళాభిజ్ఞులు విక్రమాదిత్యునికాలము నుండి నిన్న మొన్నటి యానందగజపతిమహారాయలవారివఱకే కాక యిప్పటికిని బరోడా, మైసూరు, పిఠాపురము, ముక్త్యాల, వనపర్తి, గద్వాల మున్నగు ప్రసిద్ధసంస్థానాధీశ్వరులచేతను బహుభంగుల బహూకరింపబడుచు దేశమంతట వెలుంగుచున్నారు. ప్రస్తుతమున నాట్యకళోద్ధరణమును గోరి సౌత్ మైలవరం జమీందారులగు మ. రా. రా. శ్రీ, శ్రీ రాజా సూరానేని వేంకటపాపయ్యారావు బహాదూరుగారును, మ. రా. రా. శ్రీ, మోతే నారాయణరావు జమీందారుగారును, నాంధ్రదేశ మందలి పెక్కు నటాగ్రేసరులను, నాటకకవులను బోషించుచున్నారు. బందరు, రాజమహేంద్రవరము, విజయనగరము, నెల్లూరు, మదరాసు మున్నగు పట్టణరాజమ్ములందును జిత్రకళాపోషణము, సారస్వతప్రచారము, పండితసన్మానము లాదిగాగలుగు మహత్కార్యము లనేకమహాపురుషులచే ననేకరూపమ్ములఁ గావింపఁబడుచున్నవి.

మితిలేదు. ఎవరెంతవఱకుఁ దెలిసికొనిన నంతవఱకు జ్ఞానము గల్గి జ్ఞానులనియుఁ బండితులనియుఁ బరఁగుదురు. అట్లని రసమునుగూర్చి మనము పండితులకుఁ జెప్పవలసిన యావశ్యకత యుండదు పండితులవలననే మన మెంతేని గ్రహింపఁదగినవారమై యుందుము. ఇఁక మనము తెల్పనది మూఢులకా? అందురేమో తెలియనివారికే తెలిసినవారు చెప్పవలసియుందురు. రసమనునదిమాత్రము తెలియనివారికిఁ దెల్పఁ దగినది కాదని పైప్రమాణమువలన ధ్రువపడుచున్నది. వెండియు

"శ్లో. అరసికేషు రసస్య నివేదనమ్
శిరసి మాలిఖ మాలిఖ మాలిఖ."

అను వాక్యమునుబట్టి రసికుఁడుమాత్రమే రసమునుగూర్చి తెలియఁదగినవాఁ డనియుఁ దేలుచున్నది. ఇక్కడను నొకసందేహము పొడమకమానదు. ప్రస్తుతమున "రసిక" శబ్దము "తలచీర" శబ్దమువలె లోకవ్యవహారమునందు వ్యతిరేకార్థము నిచ్చుచున్నయది. రసికులన రసాస్వాదనపరులని ముందుగ స్థిరపఱచుకొని యాతలఁ బ్రస్తుతవిషయ మనుసరింతము.

"శ్లో. మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః."

అనునట్లు ప్రకృతివైచిత్ర్యములను జూచుటవలనఁ గాని వినుటవలనఁ గాని ప్రయత్నముననో యప్రయత్నముననో మనుజున కొక మనోవికార ముత్పన్న మగుచున్నది. మన యెట్టయెదుట నెవఁడో యొకబాలుఁ డాకస్మికముగ నొక యాపదకుఁ జిక్కి దురపిల్లుచుండుటనే చూత మనుకొనుడు. లేదా మనకుఁ బరిచయము గల యొకానొక నిరుపేదయగువాఁడు శ్రీమంతునివలె వస్త్రవాహనాన్వితుండై దేవేంద్రవైభవముతోఁ బ్రత్యక్షమగు ననుకొనుఁడు. మన కీరెండు సందర్భములందును రెండువిధములగు వికారములు పొడమకపోవు. అందొకటి దుఃఖమనియు మఱియొకటి విస్మయమనియు లాక్షణికులచే వ్యవహరింపఁబడుచుండును. దుఃఖవిస్మయములను నీవికారము లప్పటికి స్థాయిభావము నందియున్నవని రసజ్ఞులు గ్రహింపఁగలరు. పరగతసుఖదుఃఖాదులవలన దిదృక్షులయందుఁ బొడము నిట్టివికారములే సాత్త్వికభావములు నాఁ బరిగణింపఁబడుచుండును.

ఒకదానినిఁ జూచుటమాత్రముననే కాదు. వినుటచేతఁ గూడ నిట్టి సాత్త్వికభావములు సర్వథా సరసులకు జనియింపఁగలవు. కాలక్రమాగతదుర్గతిం జిక్కినలోహితుఁ డడవులలోఁ గుశాపహరణార్థము సంచరించుపట్టున సర్పదష్టుండై మృత్యువుపాలంబడియుండెను. గర్భనిర్భేదనంబగు నీవృత్తాంతమును చంద్రమతీసతీమతల్లితో బ్రాహ్మణబాలురు చెప్పలేక చెప్పెడుకథాభాగమును వినునప్పుడును రసజ్ఞుఁడగువాని కేతద్విషయాంతర్గర్భితప్రకృతితత్త్వరహస్యమును, పుత్రవియోగ దుర్భరదుఃఖాతిశయమ్మును, హృదయమ్మును గలంచి కన్నుల నీరునింపక మానవు.

వినుకలి, కనుకలి యనువానివలనఁ గలుగు మనోవికారములనుగొన్నిటిని మనమిప్పుడు చర్చించియున్నాము. పూర్వజన్మసుకృతపరిపాకంబున విజ్ఞానశక్తి నంది సదా యానందించు తత్త్వజ్ఞానిఁ జూచుట, వినుట యనునవి లేకున్నను బ్రహ్మానందమే యొదవుచుండును. ప్రకృతిసిద్ధమ్ములగు వస్తుచయమ్మునందలి యస్థిరత్వము కన్నులగట్టుచుండును. లోకాదరణమ్ములగు ననేకభావమ్ములు పొంగి పొరలుచుండును. శాశ్వతానందమయుండగు నవగాహనీయరసజ్ఞుఁడు భావిప్రపంచోపయోగము కొఱకాత్మానుభవము నంతయుఁ గావ్యరూపమ్మున వెలయించును. చిత్రకారుఁడు చిత్రరూపమ్మునఁ బ్రకటించును.

పరగతసుఖదుఃఖములచే జనించుసాత్త్వికభావములనంబడు స్తంభము, రోమాంచము, అశ్రువు, ఐశ్వర్యము, కంపము, ప్రళయము, వైవర్ణ్యము, భక్తి, వాత్సల్యము, శాంతి మున్నగునవే రసవాహకృత్యమునకుఁ గారణమాత్రములని మనము గ్రహింపవలసియుండును. ఇయ్యవి భావనాతిరేకవిస్తృతాలంబనోద్దీపనాదికసంచారాతిశయమ్మున గ్లాని, శంక, నిర్వేదము, మదము, అసూయ, ఆలస్యము, దైన్యము, శ్రమము, స్మృతి, మోహము, చపలత, చింత, విషాదము, సుప్తి, బోధము, ఔత్సుక్యము, ఆవేగము, గర్వము, హర్షము, అమర్షము, నిద్ర, మతి, అపస్మారము, ఉన్మాదము, త్రాసము, ఉగ్రత, జడత, వితర్కము, అవహిత్థ, ధృతి, మరణము, వ్యాధి, వ్రీడ యను ముప్పదిమూఁడు రూపమ్ముల వ్యభి

చరించిన యనంతరము రతి, ఉత్సాహము, దుఃఖము, విస్మయము, హాసము, భయము, జుగుప్స, క్రోధము, శాంతి, భక్తి, వాత్సల్యములను స్థాయిభేదములతోఁ గ్రమముగ శృంగారము, వీరము, కరుణ, అద్భుతము, హాస్యము, భయానకము, బీభత్సము, రౌద్రము, శాంతము, భక్తి, వాత్సల్యము లను నేకాదశరసములను గలిగించుచున్నయవి.

ప్రకృతివస్తుసందర్శనమున దత్త్వవిచారము, రసానుభవము ఆనందము అనునవి కల్గుచున్నవనియు, అయ్యవి రసజ్ఞునకు భావపరంపరలను బెంచి ఆలంబనోద్దీపనాద్యంతరములఁ బరిపక్వములై రసార్ణవరూపములం దుచున్నవనియుఁ బైవిషయమునుబట్టి పర్యవసానము తేలుచున్నది. ఇంకను సమగ్రముగ రసప్రకరణమునాఁ బఱఁగు మఱియొకభాగము దీనిని గూర్చి వివరింపనున్నందునఁ బ్రాసంగికజనితంబైన యీ రసనిర్వచనాంశము నిప్పటి కింతతో నిల్పి యింక యాస్వాదనమను శబ్దార్థము నింతక విచారింతము.

ఆస్వాదనము

అనఁగ ననుభవించుటయని అర్థము. రసాస్వాదనమనినందున రసము ననుభవించుటయని తేలుచున్నది. కాని సర్వసామాన్యానుభవములవలె రసాస్వాదనము మాత్ర మందఱకును జతపడనిదని యింతకుముందు సప్రమాణముగ సిద్ధాంతపఱచియున్నాము. కావున నావిచారము మన కిప్పు డవసరముకాదు. రసజ్ఞునియందు రసానుభవమెట్టులు తాండవించు ననుసంగతిమాత్రమే మన మిప్పుడు యోచింపదగినదై యున్నది.

ప్రకృతివైచిత్ర్యము రసజ్ఞునిహృదయ మాకర్షించి ప్రతిక్షణమును నానందమే నింపుచుండును. ప్రతివస్తురూపమునందును బ్రేమబద్ధమగు సృష్టితత్త్వార్థమే ద్యోతకముగుచుండును. అనంతమైన అక్షరంబైన అగణ్యమైన విచిత్రప్రకృత్యంతర బ్రహ్మానందపారవశ్యుండగు రసజ్ఞుం డాశ్చర్యరసపారవశ్యోద్రేకమున నేమేమో గానము సేయుచు సదా వినోదించుచుండును. అమ్మహనీయునిఁ బ్రతిబంధించు నట్టిరాగద్వేషములుగాని ఇంద్రియప్రాబల్యములుగాని యుండవు. క్షరాక్షరవస్తు తత్త్వాంతర వినోదవిలాసవిభవుండగు నమ్మహాప్రాజ్ఞుని భయపెట్టు దండనాధికారిగాని, శాసించు సంగ్రహములుగాని కనిపింపవు. ఉపాసిత ప్రకృత్యతీత పరతత్త్వాన్వేషణుం డగు నమ్మహాయోగీశ్వరుని జ్ఞానచక్షువున కేరీతి లోకముల గోచరములుగాని ప్రదేశపదార్థము లుండవు. నిష్కళంక నిరుపమతపోనిష్ఠాగరిష్ఠు లగు నిట్టి విశ్వకల్యాణదమయుల మహత్తర రసాత్మక ప్రసంగములే యమూల్యకవితావిలాసములు. అట్టి దివ్యజ్ఞాన చక్షుర్విభవాతిరేకవిజ్ఞానవిశిష్టులగు రసప్రపంచ విహారలాలసుల వస్త్వభివర్ణనములే చిత్రకారుల యథారూపానుకరణ ప్రయోజనములు. మహనీయులగు నిట్టికవులు గాని, చిత్రలేఖకులు గాని వేయింటి కొక్కరేని గన్పడుట దుర్లభమైనవిషయము.

వైదుష్యము

అనఁగ విద్వద్భావమని యర్థము. వేదాధ్యయనములు, ధర్మశాస్త్రాదిమీమాంసలు, ఛందోవ్యాకరణాభిజ్ఞతలు, బి. యే., ఎమ్. ఏ. ఇత్యాది బిరుదములు మాత్రమే విద్వత్ప్రకటనములు గావు. సంస్కారము లోకానుభవము విద్వాంసునియందు వెల్లివిరిసి లోకోపయోగమునుగోరి పెక్కురీతుల విద్వాంసులను క్రియాపరతంత్రులుగ నొనర్చుచుండును. ఈకారణమున కళాభిజ్ఞులు విక్రమాదిత్యునికాలము నుండి నిన్న మొన్నటి యానందగజపతిమహారాయలవారివఱకే కాక యిప్పటికిని బరోడా, మైసూరు, పిఠాపురము, ముక్త్యాల, వనపర్తి, గద్వాల మున్నగు ప్రసిద్ధసంస్థానాధీశ్వరులచేతను బహుభంగుల బహూకరింపబడుచు దేశమంతట వెలుంగుచున్నారు. ప్రస్తుతమున నాట్యకళోద్ధరణమును గోరి సౌత్ మైలవరం జమీందారు లగు మ. రా. రా. శ్రీ, శ్రీ రాజా సూరానేని వేంకటపాపయ్యారావు బహద్దూరుగారును, మ. రా. రా. శ్రీ, మోతే నారాయణరావు జమీందారుగారును, నాంధ్రదేశ మందలి పెక్కు నటాగ్రేసరులను, నాటకకవులను బోషించుచున్నారు. బందరు, రాజమహేంద్రవరము, విజయనగరము, నెల్లూరు, మదరాసు మున్నగు పట్టణరాజములందును జిత్రకళాపోషణము, సారస్వతప్రచారము, పండితసన్మానము లాదిగాఁగలుగు మహత్కార్యము లనేకమహాపురుషులచే ననేకరూపములఁ గావింపఁబడుచున్నవి.

వైదుష్య మనునది ప్రతిమనుజునియందును గాక సంస్కార మొదవిన కొందఱియందే మనకుఁ బొడ గట్టును. కవిత్వమను పేరుతోఁ బద్యము లల్లువార లనేకులు గలరు. ఇటులే చిత్రలేఖకులు, శిల్పులు, గాయకులు, నటులు, వక్తలు, వ్రాయసకాండ్రును లెక్కకు మించియుందురు. ఎవరు తమయాత్మానుభవమును దేశము కొఱకు సుగ్రాహ్యముగాఁ బ్రకటింపనేర్తురో, ఎవరు ప్రకృతితత్త్వార్థమును విమర్శించి యనుభవించి వెలయింపనేర్తురో, ఎవరు వృద్ధిక్షయాంతర సుఖదుఃఖాద్యఖిల వ్యాపారములందలి మాయాంతరమునుగడచి సృష్టికారుని నిష్కామకార్యకర్తృత్వమును విలోకించి తమయానందమును బ్రసాదింపనేర్తురో అట్టివక్తలయెడ, కవులయెడ, చిత్రలేఖకులయెడ, నటులయెడ, వేయేల దేశోపకారక్రియాపరతంత్రులగు మహాపురుషు లెల్లఱియెడ వైదుష్యమనిర్వచనీయమై యనంతప్రతిభాసమన్వితమై యశేషజనాదరపాత్రమై గభీరభావభరితమై సర్వసంరక్షణార్థమవతరించిన మహాపురుషులగు బుద్ధ, శంకర, రామకృష్ణ, వివేకానంద, త్యాగరాయ, తిలక్, గాంధులయందువలె నిరంతరము ప్రకాశించుచుండును. శేషించినవారియందు వైదుష్యము ప్రయత్నముకొలఁది, లోకానుభవముకొలఁది మితముగ నుండును. కానిచో సర్వతోముఖమైన ప్రస్తుతభాషాభివృద్ధిగాని మఱి యేకళాభివృద్ధిగాని గలుగుటకే యవకాశ ముండనోపదు.

రసాస్వాదన వైదుష్యము

అనగ రసము ననుభవించి లోకమునకుఁ బ్రసాదించునట్టి పాండిత్యమని నానిశ్చయము. అట్టిదియుఁ బైనఁ జేర్కొనినటు లెవఁడో యొకచిత్రలేఖకునియందే ప్రకాశింపనోపునుగాని కుంచియఁ జేకొని కడుపుకక్కుర్తి కేవో కొన్నిరంగులతో రంజన మొనగూర్చెడు ప్రతినామకచిత్రలేఖకునియందును బ్రకాశింపనేరదు. ఇట్టిచో రాజమహేంద్రవరము, మైలవరము, ఏలూరు, దుగ్గిరాల, తెనాలి, గుంటూరు, బందరు, విజయనగరము, బళ్లారి, చిత్తూరు, మదరాసులు వేలకొలఁదిగ వెచ్చించినను బెంగుళూరు గుబ్బి కంపెనీవారు లక్షలకొలఁదిగ వ్యయపరచినను జీవరకాంధ్ర నాట్యరంగమునకు రసోచితాలంకరణము గాని, ప్రత్యేకాంధ్రప్రతిభాప్రకటనాభిజ్ఞతగాని కళోచిత ప్రకృతిప్రతిపాదనౌచితిగాని సమగ్రముగ జేకూరినదని యనుకొనుట కవకాశము లేదు. విమర్శకులైనను నటులనుగూర్చియే యెంతెంతయో విమర్శించుచు నెన్నియో సిద్ధాంతరాద్ధాంతములను సేయుచున్నారు గాని, నాట్యరంగస్వరూపమునుగూర్చి యొక్కరును చర్చించుచున్నటులు కన్పట్టుటలేదు. చివరకు స్వంతమునకు రంగములు లేకయే వెల్లివిరియు నీనాఁటి నాటకసంఘముల కేతద్విషయ కావశ్యకతయేని తలపించుఁ బుణ్యముఁ గట్టుకొనుచున్నటులు పొడకట్టదు.

ప్రతిపట్టణమందలి జనసమూహమున నెక్కుడుని తైతక్కలాడు నీనాటక ప్రదర్శన వ్యామోహమును గుర్తించినవారిలోఁ గొందఱు వ్యవహారజ్ఞులు నాట్యభవనములనిర్మించి యద్దెలకిచ్చుచు ద్రవ్యార్జనము సేయుచున్నారు. అవసరమున కేవో కొన్ని చింపిరితెరలు, రంగలక్షేపములు, గంతబొంతలు గల్గిన యిట్టి భవనములలోఁ దమకుఁగల ప్రదర్శనోత్సాహమును దాత్కాలికముగఁ దీర్చికొనుచు సాంఘికులు సంతృప్తినందుచున్నారు. ప్రేక్షకులు సహితమెందఱెన్ని నాటకము లాడినను ఎన్ని యసందర్భప్రసాధనములను బ్రదర్శించినను రంగికాదర్శమునుగూర్చి తలఁపనైనఁ దలఁపకున్నారు. కొందఱు వేని నూతన యవనికాదులఁ జూచినయెడల నవ్వానిని నిరర్థకచిత్రరచనాడంబరములకే మురిసి ముప్పందు మగుచున్నారు. సామాజికుల కెందును ప్రతిబంధకముగాని, యవసర మగుపడని, లోపము కనుపింపని యిట్టి నాట్యశాలలనుగూర్చిన మంచిచెడుగులు విమర్శనాతీతములగుచున్నవి.

నాటకము కవిచేతను, చిత్రలేఖకునిచేతను, నటునిచేతను రూపమునంది అవస్థానుకరణమునఁ, బ్రకృతిప్రబోధనమున, రసప్రసరణమునఁ బ్రేక్షకుల బ్రహ్మానందభరితులఁ జేయవలసి యుండునని యిదివరకే ప్రస్తావించి యున్నాఁడను. ఇట్టిచో నీయద్దెలకీఁబడు నాట్యభవనములవలనను, నిరర్థకప్రదర్శనములవల్లను ఆంధ్రుల మహత్తరనాట్యకళాప్రాశస్త్యమున కెన్నివిధముల ననర్థములు సంప్రాప్తించుచున్నవియో విచారింతము:

(1) అద్దెలకీఁబడు నాట్యరంగ మొకవిధముగ వెలయాలి పడకటింటితోఁ బోల్పవచ్చు ననుకొనెదను.

ఏలయన స్వగృహముకంటె వెలయాలి పడకటిల్లు పెక్కు తెరగలులకుఁ జెందిన యలంకారములతోడనే నిండి ముచ్చట యగుచుండును. ఎన్నియున్నను నయ్యది వెల యిచ్చు నెట్టివానికేని యందివుచ్చుకొనునట్టిదిగ నుండును. తాత్కాలికప్రయోజనమున్నను నొకవిధముగ లోటువిపింపకపోయినను స్వగృహమునందుండు స్వాతంత్ర్యముగాని, దానివలనఁ గలుగు నిర్వ్యాజానందముగాని యందెంతమాత్రము నుండనేరదు.

(2) పవిత్రమైన నాట్యకళాపరిశ్రమమునకు నిలయము నాఁబఁగు నిట్టి నాట్యరంగము సర్వసామాన్యమై బాహ్యతను గలిగింపకుండుటనుజేసియే తన్నాటకరంగమందుఁ గళోపాసకుల కుండఁదగిన పూజ్యభావము లేశమైన నుండుట కవకాశము నియ్యక కూరలబజారు వలెఁ బరిగమించి నాట్యకళాప్రయోజనమును సైతము నాశన మొనర్చుటకుఁ గారణమగుచున్నది.

(3) ప్రదర్శనేతరదినములయం దీ భవనములం దంతటనిర్వ్యాపారులు చేరి పెక్కుగతుల నీతిమారములుగ నొనర్చుచున్నారు. ఈకారణమునఁ గొన్ని నాటకశాలలు నాటకసందర్భము ననేని పండితప్రవేశమున కర్హములు గాకున్నవి. నాట్యకళయుఁ బండితాదరమును బడయనేరకున్నది.

(4) ప్రదర్శనమున కుద్దేశింపఁబడిన దినమునాఁటి సాయంతనము దనుక నారంగము ప్రదర్శకుల వశమున్నను ండమి రంగప్రసాధనములను సమగ్రముగ నమర్చుకొను నవకాశ మొదవక సామాజికు లేదోయొకవిధముగ సరిపెట్టుకొనవలసివచ్చుటను జేసి ప్రదర్శనములన్నియుఁ బెక్కుభంగుల నసందర్భములుగ పొడగట్టఁగలవు. ఈ కారణమున సామాజికులు స్వశక్తిసంపద లుపయోగింప నేరకున్నారు.

(5) రసజ్ఞులకు/విసుగుఁగొల్పు నిట్టిరంగములందుఁ బ్రదర్శింపఁబడు నెట్టి మహానాటకమైనను ప్రేక్షకుల మన్ననలను బడయనేరకపోవుచున్నది. అది యటుండ కళాభిమానులకుఁ గలుగునభిమానమునుగూడ నిరుత్సాహము కావించుచున్నవి.

ఇటులే తఱచినకొలఁదిగా నెన్నియేని యనర్థము లీరంగమునుండి నాట్యప్రపంచమునకుఁ గలుగుచున్నవని గ్రహింపఁగలము. ఆంధ్రదేశమున బయలువెడలు ప్రతి సమాజమును కళాసంరక్షణైకప్రయోజనముగ నెగడు నాటకభవనమును సహితము స్వంతమునకు సంపాదింపఁ బ్రయత్నించి ప్రదర్శనములను రసోచితరంగస్థానముల నెలయించుచు నాటకాభిమానుల యామోదము నందఁ గోరెదను.

ప్ర ణ యాం జ లి

కొప్పర్తి నారాయణమూర్తి గారు, బి. ఏ., యల్. టి. [సాహితీసమితి]

భవదస్తోక కటాక్షవీక్షణ లసద్వ్యాపారసందోహమై
భవకల్లోలపవిత్రడోలికల నవ్యాజప్రవాహానిలో
త్సవ సంభూత దిగంత పర్యటన మశ్రాంతంబుఁ గాంక్షింతు, మా
ధవ! నా మానస మొక్కసారి తనివోందఁగ ముద్దుఁ జెల్లింపవే.

మ. భవ దత్యంతకృపారసాకలిత సౌభాగ్యస్ఫురచ్చంద్రికా
నవశోభావహభావవీచికలు నానాతుంగభంగానిల
ప్లవగాఢాహతులఁగ జలింప, మది డోలాలోలనిర్వేలమై
వివశత్వంబు ఘటింపకుండ వరదా! వే కౌఁగిటం బట్టుమా.